# మనం – మన పరిశుభ్రత

# ఓ.డి.ఎఫ్ మరియు ఓ.డి.ఎఫ్ ప్లస్

# ఘన వ్యర్థాల నిర్వహణ



J.Venugopal
Y.Samatha
K.Prasadarao
Samalkot, Kalahasthi, Bapatla




# మనం - మన పరిశుభ్రత కార్యక్రమం

**గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ,ఆరోగ్యవంతమైన,అత్యంత సుందరీకరంగా తీర్చి దిద్దడానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వ్యర్యంలో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం**

- సెక్షన్ 45 – పారిశుధ్య నిర్వహణ గ్రామపంచాయతీల ముఖ్యమైన విధి

- ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమాలను మన రాష్ట్ర ప్రభుత్వం మనం - మన పరిశుభ్రత కార్యక్రమం పేరిట పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టింది

- పైలట్ ప్రాజెక్ట్ గా ప్రతి మండలములోని రెండు గ్రామ పంచాయతీలలో 01.06.20న 1320 గ్రామాల్లో ప్రారంభం.
- ఆరు నెలల్లో పైలట్ గ్రామాలను ప్రజాభాగస్వామ్యంతో గ్రామపంచాయితీలను వ్యర్థ రహిత గ్రామాలుగా మార్చడం ప్రధానోద్దేశ్యం
- అంతేగాక ప్రతి ఒక్కరు గ్రామపంచాయితీ పరిశుభ్రతను తమదిగా భావించునట్లు చేయుట

## ప్రధానమైన 16 అంశాలు:

1. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేటట్టు చూడటమే కాక దానిని వాడేటట్టు చేయడం
2. ఇంటి వాడకం నీటినంతా డ్రెయిన్లోకి లేదా సోక్ పిట్ లోకి వెళ్లేటట్టు చూడటం
3. గ్రామంలోని అనీ బడులలో, ఇతర కార్యాలయాల్లో మరుగుదొడ్డి వాడకంలో ఉండేటట్టు చూడటం
4. కనీసం ఒక్కసారి భోజన ముందు, టాయిలెట్ కు వెళ్లొచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేప్పుకోనేటట్టు పాటించే విధముగా వారు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలుసుకోనేటట్టు చెయ్యడం
5. ఒకకమ్యూనిటీ టాయిలెట్ ను కట్టించడం తోపాటు అవి వాడుకలో ఉండేటట్టు చూడటం
6. పస్తుత ఓడిఎఫ్ స్థితిని కొనసాగించే విధంగా ప్రజలను చైతన్య పరచడం అలాగే బహిరంగ మల విసర్జనకు వెళ్ళే వారికి ప్రజలే జుర్మానా విధించేలా ప్రక్రియను చేపట్టేలా చూడటం
7. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేలా చూడటం

8. వీలైనచోట మంచినీరు, పారిశుధ్య వ్యవస్థలకు చెందిన ఆస్తులను అమలు పరచడానికి, పర్యావేక్షించడానికి, నిర్వహణకు ఒక నీటి మరియు పారిశుధ్య కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం
9. ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణకు చెత్త డోర్ టు డోర్ కలెక్షన్ చేయడం, ఆ చెత్తను ఎస్ డబ్ల్యు సెంటర్ కు ట్రాన్స్పోర్ట్ చెయ్యడం,వర్మి కంపోస్ట్ తయారీ వంటివి రోజు క్రమం తప్పకుండా చెయ్యడం
10.ఎస్ డబ్ల్యు సెంటర్లో ఇన్సినరేటర్ ఇన్స్టాల్ చేసేటట్టు చూడటం
11.ఎస్ డబ్ల్యు సెంటర్లో ఒక ప్లాస్టిక్ shredder ఇన్స్టాల్ చెయ్యడమే కాక అది వాడుకలో ఉండేటట్టు చెయ్యడం
12. ద్రవ వ్యర్థాల నిర్వహణకు వీలైనచోట మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చెయ్యడమే కాక దానిని ఉపయోగంలోకి తీసుకోచ్చుట
13.500 కంటే ఎక్కువ పశువులుంటే కమ్యూనిటీ బయోగ్యాస్ నిర్మాణం చేపట్టి వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేయడం
14. గ్రామస్థులకు నీరు మరియు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించుటకు,వారి చరవానులకు బల్కు సందేశాలు, వీడియో క్లిప్పింగులు, వాయిస్ మెసేజులు పంపించుట.
15. గ్రామస్థులతో నియత కాల సమావేశాలు నిర్వహించి ఇంకను పారిశుద్ధ్యం మెరుగు పరుచుటకు తీసుకోవలసిన చర్యల పై చర్చించుట.
16. క్రొత్త ఇంటి నిర్మాణానికి మరుగుదొడ్డి ఉండునట్లు చేయడం.

## గ్రామపంచాయతీల ఎంపికకు నిబంధనలు (Guidelines)

1. 500 కుటుంబములు కలిగి ఉండుట
2. SWPC షెడ్ నిర్మాణము కలిగిన ఉండుట
3. సరిపడా tricycles, e-autos అందుబాటులో ఉండుట
4. గ్రీన్ అంబాసిడర్స్ మరియు గ్రీన్ గార్డ్స్ నియామకం జరిగిఉండుట
5. ఓడిఎఫ్ గ్రామం అయ్యుండుట
6. గ్రామలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బడులు మరుగుదొడ్లు కలిగి ఉండుట

## ఈపధకం అమలుకు పాటించాల్సిన సూత్రాలు:

1. విస్తృత ప్రచారం
2. శిక్షణ కార్యక్రమములు, అవగాహన సదస్సులు నిర్వహించడం

## 1. విస్తృత ప్రచారం:

1. గ్రామపంచాయితీలో పబ్లిసిటీ మరియు ప్రాపగండా: సచివాలయ సిబ్బంది సహకారంతో గ్రామంలోని అన్ని మహిళా గ్రూపులు (SHGs), పశుపోషణ రైతులు, యువతలు, ఎన్జీవోలు, బడి పిల్లలలు, గ్రామ పెద్దలు, గ్రామస్థాయి అధికారులను చైతన్య పరచవలెను. ఇంటికి ఒకరు చొప్పున 500 ఇళ్ళ నుండి ఇంటికి ఒకరు చొప్పున పేర్లు నమోదు చేసి వారితో సమావేశం ఏర్పాటుచేయవలెను.
2. గ్రామపంచాయతీలకు చెందిన మండల స్థాయి అధికారులు, DLPO, MPDO, EO (PR&RD), DPO, CEOల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
3. IEC కార్యక్రమములు – గోడలపై రాతలు (వాల్ పెయింటింగ్స్), కరపత్రాలు, బానర్లు, కళా జాత, మైక్, షార్ట్ ఫిలిమ్స్ (విడియో క్లిప్పింగ్స్), పత్రికలు, టివిల ద్వారా ప్రచారం చెయ్యాలి

## 2. శిక్షణలు, సమావేశాల్లో తెలియచేయల్సిన విషయాలు:

1.ప్రజాభాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత తెలియచేయడం:

- ప్రతి ఇంటినుంచి రోజుకి రూ. 2 చెల్లించడం గురించి తెలియ చేయడం (2X30=60X500=30000), వాలంటీర్ మరియు గ్రామపెద్ద పేరిట అకౌంట్ ఓపెన్ చెయ్యడం, గ్రీన్ గార్డులు, గ్రీన్ అంబాసిడర్స్ కు ఒక్కరికి రూ. 6000 చొప్పున వేతనం చెల్లింపు మిగిలిన డబ్బు ఇతర ఖర్చులకు వాడటం, ఇంకా అవసరమైన విరాళాలు సేకరించడం గురించి తెలియచేయాలి

## 2. గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థ పదార్థముల నిర్వహణ ప్రత్యేకతలు, ప్రయోజనములు వివరించుట:

- జీరో వేస్ట్ విధానంద్వారా గృహముల మరియు పరిసరాల పరిశుభ్రత కలుగుట గురించి
- ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉండుటవలన ఈగలు దోమల బాధలేకుండా చక్కటి ఆరోగ్య వాతావరణం ఏర్పడటం, తగినస్థలం లేని రైతులకు పేడను గ్రామపంచాయితీకి ఇచ్చే అవకాసం
- వ్యాధులు తగ్గి కుటుంబ పొదుపు పెరగడం
- ఎటువంటి జబ్బులు లేకుండా పశు సంపద పెరగడం
- గ్రీస్ అంబాసిడర్లు, గ్రీస్ గార్డ్స్ కు ఉపాధి ద్వారా 30 000 ల కుటుంబాలకు లబ్ధి చేకూరడం
- మానావభివృద్ధిలో ముందడుగు వేయటం
- గ్రామపంచాయతీ ముఖ విలువ పెరగడం ద్వారా సదరు గ్రామం స్మార్ట్ గ్రామంగా మార్పుచెందటం

# ఓడిఎఫ్ & ఓడిఎఫ్ ప్లస్ లోని అంశాలు

**(జిఓఎంఎస్ నెంబర్ 34 పిఆర్ & ఆర్ డి డిపార్టుమెంటు తేది 20.04.2018)**

1. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలు (ODF)
2. ఘన వ్యర్థాల నిర్వహణ (Solid Waste Management)
3. ద్రవ వ్యర్థాల నిర్వహణ (Liquid Waste Management)

**ఓడిఎఫ్ (బహిరంగ మలవిసర్జన రహితం) :** అంటే ఆరుబయటఎవ్వరూ మలవిసర్జన చేయకుండటం.

భారత దేశాన్ని బహిరంగ మలవిసర్జన రహిత (Open Defecation Free) దేశంగాగా చేసేందుకు ఫేస్ I కార్యక్రమాన్ని 02, అక్టోబర్ 2020న ప్రారంభించారు.
అందువల్ల మొదటి దఫా ఎస్ బి ఎంలో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ చేపట్టినప్పటికీ ఓడిఎఫ్ కే ప్రాధాన్యత ఇవ్వడందా్వరా గ్రామీణ ప్రాంతాల్లో అందరికి మరుగుదొడ్డి సౌకర్యాన్ని కల్పించి 02, అక్టోబర్ 2019 నాటికి మన రాష్ట్రాన్ని బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా ప్రకటించడం జరిగింది.

**ఒడిఎఫ్ ప్లస్:** స్వచ్ఛ భారత్ మిషన్ – గ్రామీణ్ ఫేస్ IIలో భాగంగా ఒడిఎఫ్ ప్లస్ ను చేపట్టడం జరిగింది.
ఒడిఎఫ్ ప్లస్ గ్రామాలూ అనగా ఒడిఎఫ్ గా డిక్లేర్ అయిన గ్రామాలూ ప్రస్తుత ఒడిఎఫ్ స్థితిని(ODF Status) కొనసాగించటం (sustainability) మరియు ఘనద్రవ్య వ్యర్థాల (Effective Solid and Liquid Waste Management) సక్రమ నిర్వహణ (80% కుటుంబాలు పాటించాలి) మరియు కంటికి ఊరు శుభ్రంగా కనిపించడం. అంటే గ్రామాలన్ను మొత్తంమీద పరిశుభ్రంగా ఉంచడం, మరుగుదొడ్డి సౌకర్యం లేకుండా ఎవ్వరిని వదిలిపెట్టకుండా ఉండటం ఈవిధంగా ఒడిఎఫ్ గ్రామాలను ఒడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చటం.

# గ్రామాన్ని ఒడిఎఫ్ ప్లస్ గ్రామంగా ప్రకటించుటకు చెక్ లిస్టు

1. అన్ని ఇళ్ళకు పనిచేస్తున్న (Functional Toilet)మరుగుదొడ్డి ఉండటం
2. వందకన్నా ఎక్కువ కుటుంబాలు ఉన్న గ్రామాలకు సాముహిక మరుగుదొడ్డి సముదాయం కలిగి ఉండటం
3. గ్రామంలోని అనీ బడులకు, పంచాయతీ భవనాలకు స్త్రీ పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్డి సదుపాయం కలిగి ఉండటం
4. 80 శాతం ఇల్లు, అంగన్వాడీలు, పంచాయతీ భవనాలకు బయో డిగ్రేడబుల్ వేస్ట్, ద్రవవ్యర్థాల నిర్వహణకు ఏర్పాట్లు కలిగి ఉండటం
5. ప్లాస్టిక్ ను వేరుచేయడానికి, సేకరణకు వ్యవస్థను కలిగి ఉండటం
6. కనీసం 5 ఓడిఎఫ్ ప్లస్ సందేశాలను ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించడం- ఆ థీమ్స్

1. ODF sustainability 2. Hand washing with soap 3. Biodegradable waste management through use of compost pit 4. Plastic waste management 5. Liquid waste management through soak pits

## ఐదు ముఖ్యమైన ఒడిఎఫ్ ప్లస్ ఐఇసి (IEC) సందేశాలు:

1. చెత్త ఉత్పతి అయినచోటే దానిని వేరుచేయడం
2. ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ - 4 Rs – Reduce, Reuse, Refuse, Recycle
3. గ్రేవాటర్ నిర్వహణ
4. బయో డేగ్రేడబుల్ వేస్ట్ నిర్వహణ – 3 Rs- Reduce, Reuse, Recycle
5. మరుగుదొడ్ల వేస్ట్ నిర్వహణ (Faecal Sludge Management)
6. రుతుక్రమానికి చెందిన వేస్ట్ నిర్వహణ (Menstrual Waste Management)
7. పరిశుభ్రతని ప్రోత్సహించడం

## నిధులు లభ్యత

1. ఎస్బిఎం (SBM)
2. 15వ ఆర్థిక సంఘం
3. ఎంజిఎస్ఆర్ఇజిఎస్
4. సి ఎస్ ఆర్ (CSR) నిధులు/ బిజినెస్ నమూనా

# 2. ఘన వ్యర్థాల నిర్వహణ

## చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలు



# సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్(SWPC) షెడ్ నిర్మాణములో వివిధ దశలు

1. స్థల సేకరణ
2. స్థలం చదును చేయుట
3. ఎస్టిమేట్ లు వేసి ఆమోదం పొందుట
4. షెడ్ నిర్మాణ పనులుప్రారంభం
5. పైకప్పు నిర్మాణం
6. నాడెప్ కంపోస్ట్ తొట్టెల నిర్మాణం

# చెత్త సేకరణకు కావాల్సిన వస్తువులు/సౌకర్యాలు:

1. **చెత్తబుట్టలు(Dustbins):** ప్రతి ఇంటికి రెండు బుట్టలు చొప్పున
2. **త్రిచక్ర వాహనములు (Try cycles) :** ప్రతి 1000 మంది జనాభా కు ఒకటి చొప్పున కొనుగోలు చేయాలి
3. **గ్రీన్ అంబాసిడర్ల నియామకం:** 250 కుటుంబాలకు ఒకరు చొప్పున
4. **వాచ్ మెన్ షెడ్ మరియు వాచ్ మాన్ నియామకం**
5. **వార్డు కమిటీ ల ఏర్పాటు**
6. **విద్యుత్ సౌకర్యం**
7. **నీటిసౌకర్యం**
8. **టాయిలెట్ సౌకర్యం**
9. **జాతీయనాయకుల విగ్రహాలు**
10. **పచ్చదనము మరియు మొక్కల పెంపకము**

అదనపు సౌకర్యాలు: 1. లైటింగ్ సౌకర్యం , 2. సీలింగ్ ఫ్యాన్లు 3. మినీ మైక్ సెట్ 4. తూకపు మిషన్-100 కే.జి.ల సామర్ధ్యం గలది 5. సంచులను సీల్ చేయుటకు కుట్టు మిషన్.

5. సంచులను సీల్ చేయుటకు కుట్టు మిషన్.

# చెత్త సేకరణకు కావాల్సిన ముఖ్యమైన వస్తువులు/సౌకర్యాలు:



**చెత్తబుట్టలు(Dustbins):**

ప్రతి కుటుంబానికి ఒక పచ్చ మరియు ఒక ఎరుపు చెత్త బుట్టలను వరుసగా తడి,పొడి చెత్తల కొరకు గ్రామము లో గల అన్ని కుటుంబాలకు ముందుగా సరఫరా చేయాలి. ఈ చెత్త బుట్టలను గ్రామ పంచాయితీనిదుల నుండి గాని, దాతల సహాయంతో గాని సేకరించుకోవాలి.



**త్రిచక్ర వాహనములు (Try cycles) :**

ప్రతి వేయి మంది జనాభా కు ఒకటి లేదా ప్రతి 250 కుటుంబాలకి ఒకటి చొప్పున కొనుగోలు చేయాలి. ఇవి గ్రామ పంచాయతి ఆర్థిక సంఘం నిధుల నుండి కాని లేదా ప్రభుత్వమే SAC ద్వారా కొనుగోలుచేసి అందచేయటం జరుగుతుంది. ఒక్కో రిక్షా ఓక్కొ గ్రీన్ అంబాసిడర్ కు టాగ్ చెయటం జరుగుతుంది

**గ్రీన్ అంబాసిడర్ల నియామకం:**

గ్రామ పంచాయాతీ జనాభాకు అనుగుణంగా ప్రతి 1000 మంది జనాభా లేదా 250 కుటుంబాలకు ఒకరు చొప్పున నియమించుకోవాలి. వీరు రోజువారి తడి, పొడి చెత్తలను సేకరణ చేస్తారు. ఉటరైజేషన్ విధానంలో రైతుల నుండి పేడ సేకరణ ను ప్రత్యేకంగా చేపట్టనున్నారు. మరియు గ్రీన్ అంబసిడర్లకు అవసరము అయిన సేఫ్టీ సామాగ్రిని అందజేయాలి.

## SWPC (Solid Wealth Processing Centre) నిర్వహణకు కావలసిన యంత్రాలు:

**ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ:** 2016 లో చేసిన ప్లాస్టిక్ వేస్ట్ నియమాలను గ్రామీణ ప్రాంతాలకు వర్తింప చేస్తూ కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.
ఈ నియమాల ప్రకారం నిర్దిష్టమైన పద్ధతుల్లో ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణను గ్రామపంచాయితీలు చేపట్టాలి.

### 1. ప్లాస్టిక్ కట్టర్ /ష్రడ్డర్ కం గ్లాస్ పల్వరైజర్:

60 మైక్రానుల కంటే ఎక్కువ మందము కలిగిన ప్లాస్టిక్, గ్లాస్ వంటి వస్తువులను ముక్కలు చేయడానికి ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు.గ్రామములో దొరికే గాజు వస్తువులు,వాటర్ బాటిల్ వంటివి ఈ యంత్రం ద్వారా ముక్కలు చేసుకుంటాము,ఈ ముక్కలను రిసైకిల్ పరిశ్రమలో,గాజుపరిశ్రమలో ముడి పదార్థాలుగా ఉపయోగించుకోవచ్చును. అలాగే వీటి రవాణా కుడా సులభతరం అవుతుంది.





## 2. పోలథిస్ కట్టర్ :

60 మైక్రాన్ ల కంటే తక్కువ మందము కలిగిన పాలిథిన్ కవర్లు, సామగ్రిని చిన్న చిన్న ముక్కలుగా చేయుటకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు. దీని ద్వారా ప్లాస్టిక్ సంచులను శుద్ధి చేసిన అనంతరం ముక్కలుగా చేసి తారు రోడ్లలో తారుతో మిశ్రమం చేసి వీటిని ఉపయోగిస్తారు. తద్వారా పంచాయాతికి ఆదాయం,ఆరోగ్యం సమకూరుతాయి.



## 3. ప్లాస్టిక్ బేలింగ్ మషిన్ (Hydraulic Plastic Baling Machine):

దీనిని ప్లాస్టిక్ ను మూటలుగా కట్టడానికి ఉపయోగిస్తారు.



## 4. డస్ట్ రిమూవర్ మషిన్ (Dust Remover Machine):




ప్లాస్టిక్  వేస్ట్ ను ముక్కలు చేసిన తరువాత అందులో ఉన్న దుమ్ము, ధూళిని  వేరుచేయడానికి ఈ మషిన్ ను వాడతారు




శుభ్రపరిచే ప్రక్రియ

**వినియోగం:** **1. Refuse 2. Reduce 3. Reuse 4. Recycle 5. Resource**

1. రోడ్లు వేయడంలో ఉపయోగించడం

2. సిమెంట్ పరిశ్రమలలో కో- ప్రాసెసింగ్ లో ఉపయోగించడం

## 5. ఇన్సునరేటర్:

మహిళల ఋతుచక్రాల సమయంలో వాడే బట్టలు, సానిటరీ ప్యాడ్ లు, హాస్పిటల్ వ్యర్థాలైన సూదులు, బ్యాండేజి లు వంటి వ్యర్థాలను పర్యావరణానికి విఘాతం కలుగకుండా అధిక ఉష్ణోగ్రత ల వద్ద కాల్చుటకు ఈ యంత్రాన్ని ఉపయోగిస్తారు. మహిళలు నేరుగాగని, గ్రీన్ అంబాసిడర్ లకు గాని అందించాలి. దీనికొరకు గ్రీన్ అంబాసిడర్ లు రిక్షాల లతో పాటు వేరుగా ఒక సంచిని తీసుకు వెళ్లి అందులో ఈ వ్యర్థాలను వేసుకొని తీసుకురావాలి. వాటిని నైపుణ్యం తో కాల్చే ఏర్పాట్లు చేసుకోవాలి. దీనివలన అనారోగ్యాలు తగ్గుతాయి. గ్రామ పంచాయతీకి అవకాశం ఉన్నట్లయితే ఇలాంటివి రెండు, మూడు కొనుక్కొని అంగన్వాడి సెంటర్లు, విలేజ్ ఆర్గనైజేషన్ ఆఫీసులలో ఏర్పాటు చేయాలి తద్వారా మహిళలు, బాలికలకు అందుబాటులోవుంచినట్లు అవుతుంది మరియు మొహమాటం లేకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించు కోగలుగుతారు.



# పొడి తడి చెత్తల విధానం:

పొడి తడి చెత్తల విధానం లో భాగంగా మనం ప్రతి కుటుంబానికి ఒక ఆకుపచ్చ మరియు ఒక ఎరుపు బకెట్ లను ఇవ్వాలి. వారికి ఫీల్డ్ ఇన్ స్ట్రక్టర్ (FIELD INSTRUCTURE)లు, వార్డు కమిటి లు, సంఘ మిత్ర కోర్డినేటర్ లు, అధికారులు ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి తడి పొడి చెత్తలను నూరుశాతం వేరు వేరుగా బకెట్ లలో వేసి గ్రీన్ అంబాసిడర్ కు అందించే విదంగా I.E.C (INFORMATION EDUCATION COMMUNICATION) శిక్షణ ను ఇవ్వాలి.

## 1.పొడి చెత్త రకాలు:

1,చిత్తు కాగితాలు , 2.ప్లాస్టిక్ సంచులు కవర్లు , 3. గాజు సీసాలు , 4.పనికిరాని గుడ్డముక్కలు , 5.చెప్పులు బ్యాగులు 6.వాటర్ సీసాలు మరియు శీతలపానీయాల సిసాలు, 7.సబ్బు,గుట్కా,, షాంపు,బిస్కెట్,పాలు కవర్లు, 8.పాడైన బ్యాటరీలు ఎలెక్ట్రికల్ పరికరాలు, 9.గట్టి అట్టలు,ధర్మాకోల్ వస్తువులు, 10.టూత్ పేస్ట్, పౌడర్,ఆయిల్ డబ్బాలు, 11.ఇనుప, స్టీలు వస్తువులు, 12.బల్బులు, ట్యూబ్ లైట్ లు.

## 2. తడి చెత్త రకాలు:

1.పశువుల పేడ , 2.మిగిలిన అన్నం, 3.కూరలు, 4.అన్నం తిన్న తరువాత మిగిలిన వ్యర్థాలు, 5.పువ్వులు, కొబ్బరి పీచులు, 6.కూరగాయలు, 7.పనికి రాని చీపుర్లు, కాచిన టి, కాఫీ పొడి, 8.వంట గదిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థములు, 9.పెరటి నుండి మరియు పంట నుంచి వచ్చే ఆకులు, మొక్కలు, 10.పండ్ల తొక్కలు, 11.పచ్చగడ్డి, ఎండుగడ్డి, 12.అన్ని రకములు చనిపోయిన చిన్న కీటకములు, పురుగులు.


India's Sanitation Crisis


వ్యవసాయ వ్యర్థాలు


పేడ దిబ్బలు


మార్కెట్ వ్యర్థాలు


రోడ్డు పై వ్యర్థాలు




వివిధ సంస్థల నుండి వచ్చు వ్యర్థాలు


తడి చెత్త రకములు (కుళ్ళిపోయే స్వభావం కలవి)
1.పశువుల పేడ :
2.మిగిలిన అన్నం ,కూరలు
3.మిగిలిన మాంసం పదార్థాలు
4.పూల వ్యర్థాలు
5.కొబ్బరి పీచు :
6.కూరగాయల తొక్కలు
7.పనికిరాని చీపుర్లు :
8.కాచిన టీపొడి, కాఫీపొడి :
9.పండ్ల తొక్కలు :
9.చెట్ల ఆకులు, గడ్డి, వ్యవసాయ వ్యర్థాలు :
10.అన్ని రకాల చనిపోయిన చిన్న కీటకములు, పురుగులు :


పొడి చెత్త రకములు (కుళ్ళని స్వభావం కలవి)
1.చిత్తు కాగితాలు :
2.ప్లాస్టిక్ సంచులు,కవర్లు
3.గాజు సీసాలు :
4.పనికిరాని గుడ్డముక్కలు :
5.చెప్పులు,బ్యాగ
6.వాటర్,కూల్ డ్రింక్స్ బాటిల్స్ :
7.సబ్బు,షాంపు,గుట్కా, బిస్కెట్ కవర్లు :
LUX
Soft Touch
CLINIC PLUS
8.పాడైన బ్యాటరీలు,ఎలక్ట్రికల్ వస్తువుల :
3400mAh
9.పనికిరాని పుస్త
10.అట్టలు,అట్ట పెట్టెలు
11.బల్బులు, ట్యూబ్‌లు లైట్లు
12.టూత్పేస్టు,పౌడర్, ఆయిల్ డబ్బాలు :
Colgate
13.ఇనుము,స్టీలు డబ్బాలు :
14.కోడిగుడ్డు పెంకులు,ఎముకలు
15.అన్ని రకాల ప్లాస్టిక్ వ్య

# ఇంటింటి చెత్త సేకరణ



## ఆపరేషన్ జీరో వేస్ట్ విధానం(OZM):

గ్రామంలో గల వీధులలో, కాలువలలో, చెరువు గట్ల పైన, వివిధ ప్రదేశాలలో గుట్టలు గుట్టలు గా పేరుకు పోయిన చెత్తను, ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొని, ఆయా స్థానాలలోనే వేరు చేసి సేకరించు కోవాలి, వీటిని బేల్లు క్రింద కట్టుకొని అమ్ముకోవాలి. ఇంకా మిగిలిన చెత్త గుట్టలను సూపర్ పాస్ఫేట్ వేసి భూమి లో కలిసే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఈ విదంగా వీధులలో,కాలువలలో,బహిరంగ ప్రదేశాలలో ఎక్కడా కూడా పేపర్లు,పాలిథిన్ కవర్లు, వివిధ రకాల చెత్త లేకుండా క్లీన్ గా కనిపించేటట్లు చేసే విదానాన్నే ఆపరేషన్ జిరో వెస్ట్ విదానం అని అందురు.

## ఊబరైజేషన్ విధానం:

తక్కువ ఖర్చు తో ప్రత్యామ్నాయ విధానాలతో పెద్దఎత్తున వ్యాపార ధోరణి లో చేయు నిర్వాహణ విధానాన్ని ఉబారైజేసన్ అని అందురు.

తడి చెత్త తక్కువ మొత్తం లో గ్రామము నుంచి రావడం, SWPC నిలకడక ను నిరాటంకంగా కొనసాగించడానికి, అలాగే వీధులలో పేడ, గడ్డి వంటివి శుభ్రతకు అడ్డంకి కావడం వంటి కారణాల రిత్యా మరియు పెద్ద మొత్తం లో వర్మి ఎరువు తయారీ చేసి రైతులకు అందించాల్సిన అవసరం రిత్యా ఊబరైజెసన్ విదానాన్ని గ్రహించడం జరిగింది.

ఈ విదానంలో పెద్ద ఎత్తున పేడ, పేడ తో కూడిన గడ్డిని రైతుల నుండి సేకరిస్తాము. సేకరించిన అనంతరము వాటిని నాడప్ కంపోస్ట్ విధానంలో వానపాము ల ద్వారా వర్మి ఎరువును తయారు చేసి, ఉత్పత్తి ఐన ఎరువు లో 30% నుండి 50% వరకు ఎరువు ను రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఇలా చేయడం వలన ఊరిలో చెత్త వుండదు, సారవంతమైన వర్మి ఎరువును తయారుచేసి రైతులకు అందించవచ్చును.

గ్రామ పంచయితీ సిబ్బంది గ్రామంలో వున్న రైతులతో మాట్లాడి ఒప్పందము చేసుకొని సంబందిత రిజిస్టర్ లో నమోదు చేయవలెను.

## నాడెప్ విధానం :

నాడెప్ విదానాన్ని మొదటి సారిగా నాడెప్ కాకా గా పేరుగాంచిన గాంధేయ వాది అయిన శ్రీ N.D.పండరి పాండే అనే రైతు మొదటిసారిగా ఈ విదానాన్ని అనుసరించారు. ఈ విదానంలో వ్యవసాయ వ్యర్ధాలు, పేడ వంటి వనరులను మామూలుగా ఉపయోగించే కంటే మాగ బెట్టి వాడడం వలన మరింత సారవంతాన్ని పొంద వచ్చని నిరూపితమైంది. మనం ఈ రకమైన నాడెప్ తొట్టె లను ఉపాది హామీ పథకం ద్వారా కట్టుకోవచ్చును. **10*6*3** అడుగుల కొలతలతో నిర్మించుకోవాలి. షెడ్ కు దగ్గరలో లేదా గ్రామ పంచాయతీ స్థలాలో గాని నిర్మించుకోవాలి. ఈ తొట్లలో మనం గ్రామంలోగల కుటుంబాలు, షాపు లు, మార్కెట్ లు మొదలైన సంస్థల నుంచి సేకరించిన వంట గది వ్యర్ధాలు,పండ్లు, కూరగాయలు వంటి తడి చెత్త, ఉటరైజేషన్ ద్వారా సేకరించిన పేడ, పేడ తో కూడిన గడ్డి, వ్యవసాయ వ్యర్ధాలు, ఆకులు మొదలైన వ్యర్ధాలను రోజువారి ప్రాతిపదికన నాడేప్ తోట్లలో వేసుకొని, నిండిన అనంతరం మట్టితో అలుకుకొని రెండు నెలల పాటు మాగ పెట్టుకొని సాధారణ ఎరువును తయారు చేసుకోవాలి. తదననంతరం వర్మి కంపోస్టు తోట్లలలో ఈ ఎరువును వేసుకోవాలి.



కొలతలు
10*6*3

నాడెప్ లో తడి చెత్త
ను ఉంచవలసిన
రోజులు -60

## వర్మి కంపోస్ట్ తయారీ మరియు సేకరణ విధానం:

గ్రామములోని ఇంటి, ఇంటి నుండి ఆకుపచ్చ బుట్టలలో సేకరించిన క్రుల్లే స్వభావం కల చెత్తను మరియు ఊబరైజెశన్ ద్వారా సేకరించిన పేడ, పేడతో కూడిన గడ్డి , ఆకులు, వీధులలో పేడ వంటి ఘన వ్యర్ధ పదార్ధములను నిర్వహణ కేద్రంలో నిర్మించినటువంటి నాడెప్ కంపోస్టు పిట్లలో సుమారు రెండు నెలల పాటు వేసి వుంచాలి, రెండు నెలల అనంతరం మాగిన చెత్తను షెడ్ లో గల ముందే బెడ్ ప్రిపేర్ చేసుకొని సిద్దంగా వుంచుకున్న వర్మి కంపోస్ట్ తొట్టె లలోకి తీసుకువచ్చి, వానపాములను వదలాలి. ఇలా వదిలిన అనంతరం రోజు పేడ నీల్లు జల్లుతూ వుండాలి.




వానపాములు
అడుగుకు
1 కేజి

వెర్మి కంపోస్ట్ పిట్ లో ఉంచవలసిన రోజులు
45-50

## వర్మి కంపోస్ట్ తయారీ కావలసిన పరికరాలు:

1 .బొగ్గుపార, 2.దిమ్మెస, 3.తవ్వుగల/బొరిగ , 4 .రోజ్ క్యాన్(water can), 5 .ముళ్ళపార/పంజో, 6.గునపాము, 7.పైసా జల్లెడ, 8.ఇసుక జల్లెడ, 9.గోనె సంచి(నార సంచి)







# బయో గ్యాస్ ప్లాంట్ (గోబర్ ధన్)

## (Galvanising Organic Bio-Agro Resources Dhan)

భూమిలో కలిసిపోయే పేడను (బయో దేగ్రేడబుల్ వేస్ట్) ను కంపోస్ట్ రూపంలోనే కాక వంట గ్యాస్ రూపంలో కూడా అందించి గ్రామాలను పరిశుభ్రంగా చేసేందుకు కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని 2018 లో ప్రారంభించింది.





# ప్రకటిత సేకరణ కేంద్రం
# (NOTIFIED COLLECTION YARD):

గ్రామాలలో సాదారణ చెత్త తో పాటు, కొన్ని ప్రత్యేకమైన వ్యర్థాలు, ఇంధనాలు ఉత్పత్తి అవ్వడం జరుగుతుంది. వీటిని ఆయా ప్రదేశాలలో వుంచడం వలన పారిశుద్యం లక్ష్యాలను చేరలేము, కావున ఇలాంటి వనరులను నిల్వ కొరకు ప్రత్యేక కేంద్రం ను ఏర్పాటు చేసుకోవాలి.



# పశుపక్ష్యాదుల సంస్కార వాటిక
# (ANIMAL BIRD LAYING GROUND (ABLG):

గ్రామా పంచాయతి పరిధిలో పశుపక్ష్యాదులు చనిపోయినప్పుడు ఎక్కడపడితే అక్కడ పడేయడం వలన అపారిశుద్యం, దుర్గంధం, అంటు వ్యాధులు వ్యాపించే అవకాశం వుంటుంది. కావున పశుపక్ష్యాదుల సంస్కార నిర్వహణ సమర్ధవంతంగా వుండాలి. దీనికోసం ప్రత్యేకంగా షెడ్ కు దగ్గరలో ప్రత్యెక స్థలంలో గాని, లేదా స్మశాన వాటికకు దగ్గరలో గాని ఏర్పాటు చేసుకోవాలి.










# పొడి చెత్త- ఎరువుగా తయారు కాని వ్యర్థాలు






















# జీరో వేస్ట్ పంచాయత్ ప్రాజెక్ట్
# (ZERO WASTE PANCHAYATHI PROJECT)
# ANDHRA PRADESH

- 50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ వినియోగం

- 50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మొత్తం ఘన వ్యర్థాలలో 5 శాతం. ఇది భూమిలో కలవదు (Non-biodegradable)

- ప్లాస్టిక్ వేస్ట్ ని తగలబెట్టడం వల్ల పర్యావరణానికి ఎంతో హానికరం ముఖ్యంగా పశువులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నాయి.



# ప్లాస్టిక్ తో రోడ్లు వేసే విధానం

- ప్రతి 100 కేజీల తారుకు 8 నుండి 10 కేజీల ( 8 నుంచి 10 శాతం) ప్లాస్టిక్ (shredded Polyethylene covers) ఉపయోగిస్తారు
- ఈ ప్లాస్టిక్ ముక్కల (shredded Polyethylene covers )ను వేడి మిక్సింగ్ ప్లాంట్ లో తారు ,మెటల్ చిప్స్ తో కలిపి వేసి బాగా కలుపుతారు
- ఈ మిక్సింగ్ ప్రక్రియ లో 150 నుండి 160 డిగ్రీల వేడి వద్ద ప్లాస్టిక్ కరిగి వాటితో కలిసి పోతుంది .
- ఈ మిక్సర్ తో రోడ్ వేస్తారు. 800 కేజీల ప్లాస్టిక్ తో ఒక కిలోమీటర్ రోడ్ వేస్తారు
- ప్లాస్టిక్ బాటిళ్ళ ముక్కలను రోడ్లకి వాడలేరు. ఎందుకంటే మిక్సింగ్ ప్లాంట్ లోని వేడికి ఆ ముక్కలు కరగవు. అందుకే పాలితిన్ కవర్ల ముక్కలను మాత్రమే వాడతారు
- ఆ రోడ్డుపై ట్రాఫిక్ ను బట్టి రోడు జీవితకాలం రెండేళ్ళు ( 5 నుంచి 7 ఏళ్ల వరకు) పెరుగుతుంది

**Dust Removing Machine**




**Plastic Shredder**




**8mm size shredded pieces**



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం:

- సేకరించిన ప్లాస్టిక్ వేస్ట్ ను ప్రాసెసింగ్ చేసే సౌకర్యాన్ని మన రాష్ట్రంలో డివిజన్ స్థాయిలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయడమైనది.
- మన రాష్ట ప్రభుత్వ విధానం ప్రకారం ప్లాస్టిక్ వేస్ట్ ను కలక్షన్ సెంటర్లు సమీప గ్రామపంచాయితీలు, చెత్త ఏరుకొనే వాళ్ళు, గ్రామపంచాయితీ ప్రజల నుంచి రూ. 20 లకు (with transport) మరియు రూ. 30 లకు (without transport) కొనుగోలు చేయవచ్చు
- రోడ్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని ఒక విధానంగా కేంద్ర రాష్ట ప్రభుత్వాలు చేపట్టాయి
- కేజీ ఒక్కింటికి రూ.40 చొప్పున ఆర్ & బి వంటి ఇంజనీరింగ్ డిపార్టుమెంటులు, మున్సిపాలిటీలు కొంటున్నాయి

# వేస్ట్ ప్లాస్టిక్ ను రోడ్లు వేయుటకు  ఉపయోగించుట వలన కలుగు ప్రయోజనాలు:

- ప్లాస్టిక్ వ్యర్థాలను తారు తో కలిపి రోడ్లు వేయడానికి ఉపయోగించవచ్చని ప్రయోగశాలలో నిరూపితమైనది
- తారుతో కలిపి ప్లాస్టిక్ ను ఉపయోగించడం వలన రోడ్ల నాణ్యత, మన్నిక, జీవితకాలం పెరుగుతుంది .
- వర్షాలకు రోడ్ త్వరగా పాడైపోదు. నీరునిలిచినా ప్లాస్టిక్ వలన రోడ్ పాడవ్వుదు.
- రోడ్ మంచి దృడంగా ఉంటుంది
- ప్లాస్టిక్ లీచింగ్ జరగదు
- పాట్ హోల్స్ ఏర్పడవు
- వేస్ట్ కవర్లకు విలువ పెరుగుతుంది
- ప్లాస్టిక్ వేస్ట్ ను డిస్పోజ్ చేయడానికి ఇదొక మంచి మార్గం
- పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది






# Road laid in Kurnool District of Andhra pradesh

# Role of Engineering Assistant:

- Identify the infrastructure amenities which are required in the jurisdiction of the Village Secretariat viz., SWPC Sheds, Drainage System, Rural Water Suply and Sanitation, Toilets etc
- Discharge all functions related to public works
- Ensure incorporation of all these works in Gram Panchayat Development Plan
- Shall play custodian role of all government assets under Local Government and prepare the Asset Register of the Gram Panchayat
- Assets shall be Geo-tagged and updated periodically and the data needs to be uploaded in NAD Software through the Digital Assistant.

- He/ She shall ensure the maintenance of good sanitation conditions around the drinking water sources, public taps and Hand pumps.
- He/she shall monitor the supply of drinking water in the village qualitatively and quantitatively along with regular chlorination .
- He/ She shall ensure the maintenance of platforms around the Hand pumps, with proper drainage system.
- He/ She shall ensure that no stagnation of waste water around the drinking water sources and Hand pumps.

# Role of Panchayat Secretary

- Responsible for the total sanitation (including personal, community hygiene and Solid and Liquid Waste Management, ODF & ODF Plus) in the village
- Coordinating with E.A in Planning Sanitation requirements.
- Engaging Community in the planning and achievement of ODF+(Involving entire community , especially women and children, PRIs and key opinion makers)
- Social Behaviour Change Communication
- Strategic Planning
- Regulatory authority

Thank

You